VEGA
JEWELLERS
దివిలోనైనా.. భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

RNI NO : APTEL/2016/69464

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 2
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
గురువారం 28 మే 2026

# టీడీపీ పనిచేసేది ఎన్నికల కోసం కాదు... నెక్స్ట్ జెనరేషన్ కోసం

- జెన్ జీ, జెన్ ఆల్ఫాకు విస్తృత అవకాశాలు... అందిపుచ్చుకోండి
- రాష్ట్రాన్ని 5 ఏళ్లు విధ్వంసం చేస్తే... రెండేళ్లలో గట్టెక్కించాం
- రక్తచరిత్ర రాసేవాళ్లు స్వర్ణాంధ్ర చరిత్ర రాయలేరు
- గొడ్డలి పార్టీకి గోల్ లేదు... అదొక అడ్డగోల్ బ్యాచ్
- మహానాడు సభలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రభుత్వ విజయాలు, పార్టీకి నిర్దేశంతో సాగిన సీఎం ప్రసంగం
- మహిళల పోరాటాలకు గౌరవంగా మహానాడు అంకితం









**అమరావతి,కలంకౌంటర్ :** ఎన్నికల కోసం కాదు, భవిష్యత్ తరాల కోసం పనిచేస్తోన్న పార్టీ తెలుగుదేశం అని... గత పాలకులు రాష్ట్రాన్ని ధ్వంసం చేస్తే... రెండేళ్లలో రాష్ట్రాన్ని గట్టెక్కించి, వ్యవస్థలను గాడిలో పెట్టి, ఏపీ బ్రాండ్ ఇమేజ్ తిరిగి తీసుకువచ్చామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టేలా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పనిచేసిందని చెప్పారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నామన్నారు. మహిళల సాధికారత, రాష్ట్రానికి పెట్టుబడులు - యువతకు అవకాశాలు, ప్రతీ ఎకరానికి సాగునీరు, అద్భుత రాజధానిగా అమరావతి నిర్మాణం, పేదవారికి సైతం అత్యుత్తమ వైద్యం, అందరికీ చదువు, అసమానతలు రూపుమాపడం, స్వర్ణాంధ్రను సాధించడమే టీడీపీ లక్ష్యమని... ప్రజలు ఇచ్చిన అఖండ విజయానికి సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనతో రుణం తీర్చుకుంటున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయం వేదికగా బుధవారం జరిగిన మహానాడు సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు, పార్టీకి దిశా నిర్దేశంతో సీఎం ప్రసంగం సాగింది. రెండు రోజుల పాటు సాగే వర్చువల్ మహానాడుకు భారీ స్పందన వచ్చింది. మహానాడు ప్రారంభ సమయంలోనే భారీగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. 1,864 క్లస్టర్ల నుంచి దాదాపు 2.23 లక్షల మంది మహానాడు కార్యక్రమానికి హాజరయ్యారు. వర్చ్యువల్ మీటింగ్‌పైన కార్యకర్తలు ఎంతో ఆసక్తి కనబరిచారు.

**కార్యకర్తల్లో జోష్ తగ్గలేదు..** జై తెలుగుదేశం నినాదంతో ప్రసంగాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి... వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ, కార్యకర్తల్లో జోష్ తగ్గలేదన్నారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహించుకుంటున్నామని, పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కారణంగా మహానాడును ఈసారి హైబ్రీడ్ పద్ధతిలో జరుపుతున్నామని చెప్పారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప... మహానాడు విధానం మారలేదన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో ఆవిర్భవించిన టీడీపీ... విజన్ పాలిటిక్స్‌కు రూపం ఇచ్చిందన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారికి ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, ధైర్యం, భరోసా కలుగుతుందన్నారు. నాటికి, నేటికి తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో ఆదరణ మాత్రం చెక్కు చెదరలేదన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు ఎదురైనా ప్రజల కోసం 45 ఏళ్లుగా టీడీపీ పోరాటం చేస్తూనే ఉందన్నారు. నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగు దేశం జెండాను మాత్రం వదలకుండా అభిమానం చూపారన్నారు. చంద్రయ్య లాంటి కార్యకర్తను ప్రత్యర్ధి పార్టీల వారు నరుకుతున్నా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో తనను కూడా అక్రమంగా జైల్లో పెట్టారని, లోకేష్ యువగళాన్ని అడ్డుకున్నారని, ఎంతోమంది పార్టీ నేతల్ని, కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టి అరెస్టు చేశారని వివరించారు. బాధితుల్నే నిందితులుగా చేసినా ఏ టీడీపీ నాయకుడూ, కార్యకర్తా వెనకడుగు వేయలేదని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని... ప్రజలు ఆదరించి, ఆశీర్వదించారని చెప్పారు.

**మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర..** 'మహిళా సాధికారిత కోసం, సామాజిక, ఆర్ధిక రాజకీయ గౌరవం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి నేడు తల్లికి వందనం వంకూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక నిలబడుతుంది. విద్య, ఉద్యోగం, ఉపాధికి ఆర్ధికంగా మహిళలకు వెసులుబాటు ఇచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నాం. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. దీపం 2.0 పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నాం. గత ఏడాది లక్ష మంది మహిళల్ని ఎంట్రప్రెన్యూర్‌లుగా తీర్చిదిద్దాం. మరో 5 లక్షల మంది మహిళల్ని ఎంట్రప్రెన్యూర్లుగా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. స్వయం ఏపీ పేరుతో డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం. మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర. ప్రజా క్షేత్రంలో పోరాడి పార్టీని గెలిపించారు. అందుకే ఈ మహానాడును ఆడబిడ్డలకు అంకితం చేసేలా మహిళా మహనాడుగా ప్రకటిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తాం..** యువత గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... 'ఏ పాలసీ చేసినా అది యువత కోసమే చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ పాలసీతో యువతకు ఉద్యోగాలు వచ్చాయి. ఎన్నికల సమయంలో ప్రస్తుత టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాష్ట్రమంతటా పర్యటించి యువగళం పాదయాత్రలో హామీలు ఇచ్చారు. దానికి అనుగుణంగా జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ల ఆలోచనలకు అనుగుణంగా విధానాలు రూపొందించి అవకాశాలు కల్పిస్తాం, సహకారం అందిస్తాం. ఏఐ, క్వాంటం, స్పేస్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ ఇలా అన్ని రంగాల్లో ఏపీ చిరునామాగా ఉంటుంది. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... తద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చేందుకు వీలు కలిగింది. ఇప్పటికే రూ.11.27 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ద్వారా ఆమోదం తెలిపాం. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ మినరల్స్ , 5 తరం ఫైటర్ జెట్ యుద్ధ విమాన ప్రాజక్టు కూడా రాష్ట్రానికి వస్తోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నాం. కేవలం 36 రోజుల్లోనే ఫైటర్ జెట్ యుద్ధ విమాన తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాం. ఆ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తోనే తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటారు సైకిల్ ప్రాజెక్టు వచ్చింది. ఇది ఇన్

- 2లో

## ప్రధాని మోదీతో 20 నిమిషాలు సీఎం విజయ్ భేటీ.. పలు విజ్ఞప్తులు



**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కలిశారు. తన మొదటి అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానితో 20 నిమిషాల పాటు సమావేశమైన ముఖ్యమంత్రి, తమిళనాడుకు సంబంధించిన వివిధ అంశాలపై విజ్ఞప్తి చేశారు. నెదర్లాండ్స్ నుంచి ఇటీవల పురాతన రాగి ఫలకాలను తిరిగి తీసుకువచ్చినందుకు ప్రధాని మోదీకి విజయ్ ధన్యవాదాలు తెలిపారు. మేకెదాటు ప్రాజెక్టుకు కర్ణాటకకు అనుమతి ఇవ్వవద్దని ప్రధానిని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల తమిళనాడులోని దిగువ ప్రాంతాల్లో నీటిలభ్యతపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, రాష్ట్రంలో ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు. విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో వందేమాతరం గీతాన్ని మొదట పూర్తిస్థాయిలో ఆలపించారు. ఆ తర్వాత జాతీయ గీతం జనగణమన, తమిళ గీతాన్ని ఆలపించారు. ఈ నేపథ్యంలో విజయ్ తొలుత రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఏకపక్షంగా ఏ ప్రాజెక్టు నిర్మించినా అది కావేరీ జల ట్రైబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని ప్రధాని మోదీ దృష్టికి సీఎం విజయ్ తీసుకువచ్చారు. అలాంటి మేకెదాటు ప్రాజెక్టుకు కేంద్రం అనుమతించకూడదని కోరారు. ఈ మేరకు జలశక్తి మంత్రిత్వ శాఖను ఆదేశించాలని కోరారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు - వై ఎస్ జగన్

- వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో వైయస్ జగన్ స్పీచ్
- చంద్రబాబు రెండేళ్ల పాలన రాక్షస పాలన
- చంద్రబాబు రాక్షస పాలనపై నిరసన కార్యక్రమాలు
- బాబు ష్యూరిటీ -- మోసం గ్యారంటీ అని రుజువయ్యింది






**తాడేపల్లి,కలంకౌంటర్ :** వెన్నుపోటుకు, విధ్వంసానికి, అరాచకానికి, అబద్ధాలకు, డైవర్షన్ రాజకీయాలకు, అవినీతికి, దోపిడీ రెండేళ్ల చంద్రబాబు పాలన ప్రతిరూపం: చంద్రబాబుకి ఓటేయడం అంటే పులి-బంగారు కడియం కథలో బాటసారి లాంటింది: సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌తో పాటు మొత్తం 143 రకాల హామీలు చంద్రబాబు ఇచ్చాడు: ఇప్పుడు మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశాడు:మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన తర్వాత కూడా సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి పట్టించుకోవడంలేదు: ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, యాభై ఏళ్లకే పెన్షన్ సహా అనేక హామీలను బుట్టదాఖలు చేశారు. ఈ మధ్యలో చంద్రబాబుకు బాగా బీపీ పెరిగింది. మావిగన్ అంటే ఆయనకు చాలా బీపీ పెరిగిపోతోంది. అధికారంలోకి రాగానే రేట్లు తగ్గిస్తామని చంద్రబాబు అన్నారు. పెట్రోలు, డీజిలు మీద రాష్ట్ర పన్నులను ఎందుకు తగ్గించడంలేదు. మరి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు కదా అని అడిగితే చంద్రబాబుకు బీపీ పెరుగుతోంది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లు మోసాలుగా మిగిలిపోయాయి. కాని, అన్నీ అమలు చేసేశామంటూ, పత్రికల్లో ఫ్రంట్ పేజీలో

- 3లో

## విద్యుత్ అంతరాయాల నివారణకు ప్రత్యేక చర్యలు

- అంతరాయాలపై ప్రజలకూ సమగ్ర సమాచారం అందించాలి
- ప్రజలను, విద్యుత్ శాఖనూ కాల్ సెంటర్లు సమన్వయం చేయాలి
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





**అమరావతి,కలంకౌంటర్ :** ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ అంతరాయాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధిక వేడి, అకాల గాలివానలతో ఫీడర్లు తెగిపోయి విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్న పరిస్థితిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బుధవారం ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధిక ఉష్ణోగ్రతలు, గాలివానల ప్రభావంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అధిక వేడి, ఈదురు గాలులు, భారీ వర్షాల కారణంగా ట్రాన్స్‌మిషన్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., విద్యుత్ అంతరాయాలపై ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందుకు గానూ.. మీడియా, బల్క్ మెసేజ్ వ్యవస్థలను సమర్థంగా వినియోగించాలని సూచించారు. కాల్ సెంటర్లు విద్యుత్ శాఖకు, వినియోగదారులకు సమన్వయ వ్యవస్థగా పని చేయాలన్నారు. 24 గంటలు పనిచేసే 1912 కాల్ సెంటర్లు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు, క్షేత్రస్థాయి సిబ్బంది మధ్య 1912 కాల్ సెంటర్లు సమన్వయ వేదికలుగా పని చేయాలని ఆయన తెలిపారు.

**రాష్ట్రంలో మెరుగైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా..** ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ట్రాన్స్‌కో సబ్ స్టేషన్ల పనులను మరింత వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సబ్ స్టేషన్లు, ఫీడర్ల సామర్థ్యాన్ని పెంచుతూ అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. దీని వలన రాబోయే పదేళ్ల వరకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ట్రాన్స్ మిషన్ నష్టాలను తగ్గించవచ్చన్నారు. దీనితో పాటు దీర్ఘకాలిక విద్యుత్ సమస్యల పరిష్కారంపైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయాల సమయంలో వేగంగా స్పందించేందుకు అదనపు సీపీటీ గ్యాంగులను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సేవల విభాగాల్లో కింద స్థాయి సిబ్బంది అప్రమత్తత కూడా చాలా కీలకమని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల ఎస్ఈలు ప్రతి రోజూ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని కోరారు. దీనితో క్షేత్రస్థాయిల సిబ్బందిలోనూ జవాబుదారీ వస్తుందన్నారు. ఇటువంటి చర్యలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు లభిస్తాయన్నారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశానికి విద్యుత్ శాఖ స్పెషల్ సీఎస్ విజయానంద్ వర్చువల్ విధానంలో హాజరయ్యారు. ట్రాన్స్‌కో జేఎండీ, డిస్కంల సీఎండీలు, డైరెక్టర్లు, సీఈలు, క్షేత్రస్థాయి ఎస్ఈలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహానాడు లో ఎం ఎల్ ఎలు ,ఎంపీ





**ఒంగోలు,కలంకౌంటర్ :** ఒంగోల్ క్లస్టర్ నెంబర్ 8 కన్వీనర్ పల్లపోతు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ , ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , కనిగిరి శాసనసభ్యులు ముక్కు నరసింహారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. భాగంగా స్రీ శక్తి తీర్మానాన్ని ప్రవేశపెట్టి న సందర్భంగా మహిళలకు చిరు సత్కారం చేశారు.



# టీడీపీ పనిచేసేది ఎన్నికల కోసం కాదు... నెక్స్ట్ జెనరేషన్ కోసం

## ప్రభుత్వం తక్షణమే అరెస్ట్ చేయాలి

-మహాసభ గౌరవాధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ



**జంగారెడ్డిగూడెం,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య జాతిని కించపరుస్తూ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన పంచ్ ప్రభాకర్ ను ప్రభుత్వం తక్షణమే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ డిమాండ్ చేశారు.సమాజంలో విద్వేషాలు పెంచుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఆర్యవైశ్య జాతి చరిత్ర తెలుసుకోవాలని,అన్ని వర్గాలతో ఆత్మీయంగా ఉంటూ అందరి అభిమానం పొందుతున్న ఆర్యవైశ్యులు సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తారని ,దేశం ,రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయులు జన్మించిన జాతిని కించపరచడం అజ్ఞానం అన్నారు.ధర్మ బద్ధంగా , రాజకీయాలకి అతీతంగా , క్రమశిక్షణ గా సమాజ హితం కోసం ముందుకు సాగుతున్న ఆర్యవైశ్యుల్ని కించపరిచిన పంచ్ ప్రభాకర్ ను అరెస్ట్ చేయకపోతే సహించేది లేదని ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ హెచ్చరించారు.

## ఆళ్లగడ్డ ఆర్యవైశ్య సంఘాల ఆగ్రహం



**ఆళ్లగడ్డ,కలంకౌంటర్ :** పట్టణంలోని అమ్మవారి శాలలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు, అడ్వకేట్ తొమ్మండ్రు వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో పంచ్ ప్రభాకర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాభావాలతో ముందుకు వెళుతున్న ఆర్యవైశ్యులను, ప్రముఖ పారిశ్రామిక వేత్త టీజీ వెంకటేష్ కుటుంబాన్ని దుర్భాషలాడడం సమంజసం కాదని, ఎక్కడో విదేశాలలో ఉంటూ, ఇక్కడి ఆర్యవైశ్యుల గురించి తెలుసుకోకుండా మాట్లాడడం సమంజసం కాదని, ఆర్యవైశ్యులలో ఎంతో మంది గొప్పవాళ్లు ఉన్నారని, మాజీ ముఖ్యమంత్రి కొనజేటి రోశయ్య, పెండేకంటి వెంకటసుబ్బయ్య, ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన పొట్టి శ్రీరాములు, దేశ స్వాతంత్రంలో కీలక పాత్ర పోషించిన, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, ఆర్యవైశ్యులే అని గుర్తించుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు సేవా సహకారాలు అందించే ఆర్యవైశ్యులను ఇలా దూషిస్తే ఊరుకునేది లేదని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొనెలా ముందుకెళ్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్లగడ్డ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దేవి శెట్టి హరీష్ బాబు, వర్తక సంఘం అధ్యక్షుడు ఆల్వాల శివ చరణ్, నల్లగట్ల నిరంజన్, బైసాని రవి, కసట్టి ప్రభాకర్, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## బంటుమిల్లి మండలంలో హైబ్రిడ్ లో టిడిపి మహానాడు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం పెడన నియోజకవర్గంలో బంటుమిల్లి మండలంలో బంటుమిల్లి ముంజలూరు గ్రామాలలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో హైబ్రిడ్ మోడ్‌లో ఘనంగా ప్రారంభమైంది. బుధవారం గురువారం ఈ మహానాడు కార్యక్రమాలు జరగనున్నాయి. పెడన నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో టీడీపీ కార్యకర్తలు మహానాడును ప్రత్యక్ష ప్రసారంగా వీక్షిస్తున్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వర్చువల్‌గా కార్యక్రమాన్ని ప్రారంభించగా, పార్టీ కోసం ప్రాణాలు అర్పించిన అమర కార్యకర్తలకు సంతాపంగా మౌనం పాటించారు. పెడన నియోజకవర్గం బంటుమిల్లి, ముంజులూరు గ్రామలలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఎన్టీఆర్, కాగిత వెంకట్రావు గారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మహానాడు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, కార్యకర్తలే పార్టీకి బలమని, ఎన్టీఆర్ ఆశయాలు మరియు సీఎం నారా చంద్రబాబు నాయుడు విజన్‌ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అమర కార్యకర్తల త్యాగాలు వృథా కాకుండా పసుపు జెండాను ఎగురవేయాలని అన్నారు. పెడన పట్టణం, రూరల్, గూడూరు, పెడన, బంటుమిల్లి, జూ కృత్తివెన్ను మండలాలలోని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 10 క్లస్టర్లలో డిజిటల్ స్క్రీన్లు, భోజనం, మజ్జిగ, స్నాక్స్ వంటి సౌకర్యాలు కల్పించగా, కార్యక్రమ ప్రాంతాలు టీడీపీ జెండాలతో పసుపుమయంగా మారాయి. మొదటి రోజు కార్యక్రమాలు విజయవంతంగా టిడిపి కార్యకర్తలు నాయకులు స్క్రీన్స్ మీద వీక్షించారు.







(మొదటిపేజీ తరువాయి)

స్ఫైరింగ్ టైమ్ అని జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ వర్గానికి పిలుపునిస్తున్నాను. యువతకు ఉద్యోగాలు-ఉపాధి వంటి అంశాల్లో వారి కంటే ముందే ఆలోచన చేసి అందుకు అనుగుణంగా విధానాలు రూపొందిస్తున్నాం. ఆకాశమే హద్దుగా యువత రాష్ట్రంలోని అవకాశాలు వినియోగించుకోవాలి. నచ్చిన రంగాన్ని ఎంచుకుని వన్ ఎంట్రప్రెన్యూర్ - వన్ ఫ్యామిలీ లక్ష్యం చేరుకోవాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది. 5,757 మంది కానిస్టేబుళ్లను రిక్రూట్మెంట్ పూర్తి చేసిన ప్రభుత్వం మనది. 10 వేలకు పైగా పోస్టులతో 2026 జాబ్ కేలండర్‌ను కూడా విడుదల చేశాం.' అన్నారు.

**సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనకు అర్థం చెప్పాం..**

'రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత 23 నెలల్లో దాదాపు రూ.63వేల కోట్లకు పైగా మొత్తాన్ని సామాజిక భద్రతా పింఛన్ల కోసం ఖర్చు పెట్టాం. ఇది దేశంలోనే రికార్డు. మరోవైపు రైతన్నను అన్ని విధాలా ఆదుకున్నాం. గత పాలకులు రైతాంగాన్ని నిర్వీర్యం చేశారు. వారికి ఏడాదికి రూ.7,500 మాత్రమే సాయంగా ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.14 వేలను ఏడాదికి అన్నదాత సుఖీభవ కింద ఇస్తున్నాం. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆక్వా రైతులకు ఈ జూన్ మొదటి తేదీ నుంచి యూనిట్ విద్యుత్ రూ.1.50 ఇవ్వాలని ఆదేశించారు. మన తీరంలో మత్స్య సంపదపై మన మత్స్యకారులకే హక్కులున్నాయి. తీరం మనదే, బోటు మనదే, వేటా మనదే అనేలా చర్యలు చేపట్టాం. 200 మెకనైజ్డ్ బోట్లను మత్స్యకారులకు రూ.240 కోట్ల సబ్సిడీపై ఇవ్వాలని నిర్ణయించాం. దివ్యాంగ శక్తి పేరిట ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. గీత, వడ్డెర కార్మికులకు మద్యం దుకాణాలు, గనుల్లో రిజర్వేషన్లు కల్పించాం. ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టుతో వినూత్న మార్పు తీసుకువచ్చాం. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో దీనిని అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తిగత ఆరోగ్య పర్యవేక్షణ కోసం డిజిటల్ హెల్త్ రికార్డుల కార్యక్రమం 'సంజీవని' అమలు చేస్తాం. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా అందరికీ ఆరోగ్య బీమాను కల్పిస్తున్నాం. విద్యారంగంలో ఏపీని రోల్ మోడల్‌గా నిలుపుతున్నాం. పేరెంట్ టీచర్స్ మీటింగ్, పాఠ్యాంశాల్లో మార్పులు వంటివి చేపట్టాం. అలాగే రాష్ట్రంలో ఎంతో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సంకల్పించాం. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను ఎప్పటికల్లా పూర్తి చేయాలి, ఎప్పుడు పూర్తి చేయాలనేదానిపై క్యాలండర్ ప్రకటించాం. పోలవరం ప్రాజెక్టును పుష్కరాలకంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రమ్ వాల్ ధ్వంసమైంది. రూ. 1,000 కోట్లతో మళ్లీ నిర్మించాం. హంద్రీనీవా కాలువ వెడలు చేయడం ద్వారా కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం. గత ప్రభుత్వం కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో సినిమా సెట్టింగులు వేసి ట్యాంకర్‌తో నీళ్లు ఇచ్చి రైతుల్ని మోసం చేసింది. వెలిగొండ ఫేజ్ వన్ కూడా పూర్తి చేసి మార్కాపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. రాష్ట్రంలో చెరువులు, రిజర్వాయర్లు జలకళతో కళకళ లాడుతున్నాయి. జలధార-జలహారతి ద్వారా భూగర్భజలాలను పెంచేలా వంద రోజుల కార్యక్రమం నిర్వహిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**వైసీపీకి రాజధానిపై విజన్ లేదు..విషం కక్కడమే తెలుసు...**

'రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి సంపద సృష్టించలేని వారికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదు. వైసీపీకి రాజధానిపై ఓ విజన్ లేదు. విషం కక్కడమే తెలుసు. ప్రతిపక్షంలో అమరావతికి మద్దతన్నారు. అధికారపక్షంలో మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా కూడా పోయాక మావిగన్ అంటున్నారు. వీళ్లను ఏమననాలో తెలీటం లేదు. పార్లమెంటులో చట్టం చేసినా మావిగన్ అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. వాళ్లకు గోల్ అంటూ లేదు.... వాళ్లదో అడ్డగోలు బ్యాచ్. విశాఖలో రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని కూడా గత ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే విశాఖ రైల్వే జోన్ సాధించాం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను తిరిగి నిలబెట్టాం, లాభాల బాట పట్టించాం. వైసీపీ ఓ బ్లఫ్ బ్యాచ్ -- ఫేక్ న్యూస్ బ్యాచ్. వాళ్లు గుంతలు పెట్టి వదిలి పోయిన రోడ్లను, మన ప్రభుత్వంలో మరమ్మత్తులు చేయటంతో పాటు కొత్త రోడ్లను నిర్మిస్తున్నాం. గత పాలకులు రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై వేశారు. రూ.1.35 లక్షల కోట్ల మేర డిస్కమ్‌లను అప్పుల్లో ముంచారు. విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని చెప్పాం. తొలిసారి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. గత పాలకులు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలి వెళ్తే దానిని తొలగించాం. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. రికార్డులు సరిచేయడానికి 2 ఏళ్లు పట్టింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశాం. నాలా యాక్టును కూడా రద్దు చేశాం. రాజముద్రతో ఇప్పుడు పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నాం. రికార్డులు ట్యాంపర్ చేయకుండా చర్యలు చేపట్టాం. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో గ్యాస్, ఇంధన కొరత వచ్చింది. ఆక్వా ధరలు పడిపోయాయి. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నాం. మహానాడు ఓ పసుపు పండుగ, ప్రజలకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చే ఓ వేదిక. గొడ్డలి పార్టీ డైవర్ట్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఎన్ని కుయుక్తులు పన్నినా టీడీపీని అడ్డుకోలేరు. పేదలకు కావాల్సింది సంక్షేమం... గొడ్డలివేట్లు కాదు. యువతకు కావాల్సింది ఉద్యోగాలు... కత్తి పోట్లు కాదు. రక్తాభిషేకాలు చేసే వారు స్వర్ణాంధ్ర చరిత్రను లిఖించలేరు. అందుకే గొడ్డలి పార్టీ నెవర్ అగైన్. వేట కొడవళ్ల నుంచి గొడ్డలి పార్టీగా మారటం వారి విధానం. ఐటీ నుంచి క్వాంటం దిశగా ఎదగటం మన విధానం... బోత్ ఆర్ నాట్ సేమ్.' అని సీఎం అన్నారు.

**క్రమశిక్షణ, కమిట్మెంట్‌తో కష్టపడే క్యాడర్..** 'దేశంలో ఏ పార్టీకి లేని బలమైన కేడర్ మనకు ఉంది. క్రమశిక్షణ, కమిట్మెంట్‌తో కష్టపడే క్యాడర్ టీడీపీ సొంతం. మన బలం బలగం కేడర్. ఏదైనా పార్టీ ఫస్ట్, క్యాడర్ బెస్ట్. నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం తెలుగు దేశం పార్టీ. ఇక్కడ చదువుకున్న, శిక్షణ పొందిన నాయకులే అన్ని చోట్లా రాణిస్తున్నారు. సోషల్ రీ ఇంజినీరింగ్ చేయటమే పార్టీ విధానం. అందరికీ అవకాశాలు కల్పించటమే పార్టీ లక్ష్యం. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేశాం. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కోసం కూడా ఆదుకునేలా పార్టీ చర్యలు తీసుకుంటోంది. మై హెల్త్ యాప్ ద్వారా కార్యకర్తలు, వారి కుటుంబం ఆరోగ్యం కాపాడే బాధ్యత పార్టీ తీసుకుంది. ఎథికల్, ఎకనామికల్, ఎంపవర్‌మెంట్ నినాదంతో ముందుకు వెళ్తున్నాం. పార్టీ అధినేతగా నా పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తల ఎంపవర్మెంట్ కోసం నిరంతరం పనిచేస్తాం. స్థానిక ఎన్నికల కోసం సిద్ధం కావాలని అందరికీ పిలుపిస్తున్నా. ఏ ఎన్నికలైనా గెలుపే ప్రజాభిప్రాయానికి కొలమానం. గెలుపే ధ్యేయంగా నేతలు, కార్యకర్తలు పనిచేయాలి, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకుసాగాలి. మనం చేసిన పని ప్రజలకు తెలియచేస్తూ వారిని ఆకట్టుకోవాలి. ఓటు నమోదు చేయించే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి. 'సర్'లో భాగంగా ఓట్ల నమోదు విషయంలో లీడర్లు, కేడర్ జాగ్రత్తగా ఉండాలి. మిత్ర పక్షాలతో సఖ్యతగా, సమన్వయంతో ముందుకు వెళ్దాం. 2024 ఎన్నికల్లో సాధించిన విజయం మళ్లీ రిపీట్ అయ్యేలా అందరం మమేకం అవుదాం. ఎవరూ ఇగోలకు వెళ్లొద్దని హితవు పలుకుతున్నాను. ప్రతీ నేతా జనంతో కార్యకర్తలతో మమేకం కావాలి. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మన లక్ష్యం. మహానాడు సాక్షిగా తెలుగు జాతి కోసం పునరంకితం అవుదామని అందరికీ పిలుపునిస్తున్నాను. వచ్చిన అవకాశాలను నిలబెట్టుకోవాలని అందరికీ తెలియచేస్తున్నాను.' అని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

## పార్టీకి దిశా నిర్దేశం చేసిన టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- జై తెలుగుదేశం అంటూ నినాదాలు ఇచ్చి ప్రసంగం ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...






**అమరావతి,కలంకౌంటర్ :** వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు తగ్గలేదు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహించుకుంటున్నాం. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహించుకుంటున్నాం. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదు. అన్ని చర్చించుకుందాం... భవిష్యత్ కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించింది విజన్ పాలిటిక్స్ కు రూపం టీడీపీ, తెలుగు జాతి పుట్టుక జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసం ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా నాటికి నేటికి తెలుగుదేశం పార్టీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యల కోసం టీడీపీ పోరాటం చేస్తూనే ఉంది. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదు నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగు దేశం జెండాను వీడలేదు చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తుంది అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేష్ యువగళాన్ని అడ్డుకున్నారు. నేతల్ని అరెస్టు చేశారు బాధితుల్నే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం నిలిచింది ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం ప్రజలు ఆదరించి ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్ గా ప్రోగ్రెసివ్ గా ముందుకు వెళుతున్నాం. మహిళా సాధికారిత కోసం, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుంది.

## విద్య, ఉద్యోగం, ఆర్థికంగా మహిళలకు చేయూత ఇచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నాం

- స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం
- దీపం 2.0 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు ఇస్తున్నాం
- మహానాడు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,కలంకౌంటర్ :** గత ఏడాది లక్ష మంది మహిళల్ని ఎంట్రప్రెన్యూర్‌లుగా తయారు చేశాం. మరో 5 లక్షల మంది మహిళల్ని ఎంట్రప్రెన్యూర్లుగా మార్చేలా కార్యాచరణ చేపట్టాం స్వయం ఏపీతో డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర. అందుకే ఈ మహానాడును ఆడబిడ్డలకు అంకితం చేసేలా మహిళా మహనాడుగా ప్రకటిస్తున్నాం ఏ పాలసీ చేసినా అది యువత కోసమే చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ పాలసీతో యువతకు ఉద్యోగాలు వచ్చాయి ప్రస్తుత మన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాష్ట్రమంతటా పర్యటించి యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చారు జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ల ఆలోచనలకు అనుగుణంగా విధానాలు రూపొందించి సహకారం అందిస్తాం ఇప్పటి వరకూ చేసిన పాలసీలతో అవకాశాలు వచ్చి జీవన ప్రమాణాలు పెరిగాయి ఏఐ, క్వాంటం, స్పేస్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ ఇలా ఏ అంశమైనా ఏపీ దానికి చిరునామాగా ఉంటుంది 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... తద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వస్తాయి 282 ప్రాజెక్టుల ద్వారా 11.27 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ద్వారా ఆమోదం తెలిపాం. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ మినరల్స్ , 5 తరం ఫైటర్ జెట్ యుద్ధ విమాన ప్రాజక్టు కూడా రాష్ట్రానికి వస్తోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నాం కేవలం 36 రోజుల్లోనే ఫైటర్ జెట్ యుద్ధ విమాన తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాం ఆ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తోనే తిరుపతిలో బుల్లెట్ మోటారు సైకిల్ ప్రాజెక్టు వచ్చింది 282 ప్రాజెక్టులను ప్రారంభించుకునే తేదీని కూడా ముందే ఫిక్స్ చేశాం. ఇది ఇన్ స్ఫైరింగ్ టైమ్స్ అని జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ వర్గానికి పిలుపునిస్తున్నాను. యువతకు ఉద్యోగాలు ఉపాధి లాంటి అంశాల్లో వారి కంటే ముందే ఆలోచన చేసి అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం తెలుగుదేశం పార్టీ టెక్నాలజీని వినియోగించి ఇప్పుడు వర్చువల్ గా మహానాడు సమావేశాన్ని నిర్వహించుకుంటున్నాం ఆకాశమే హద్దుగా యువత రాష్ట్రంలోని అవకాశాలు వినియోగించుకోవాలని పిలుపునిస్తున్నాను నచ్చిన రంగాన్ని ఎంచుకుని వన్ ఎంట్రప్రెన్యూర్ వన్ ఫ్యామిలీ ద్వారా అవకాశాలను వినియోగించుకోవాలి మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది 5,757 మంది కానిస్టేబుళ్లను రిక్రూట్ చేసిన ప్రభుత్వం మనది. 2026 జాబ్ కేలండర్‌ను కూడా విడుదల చేశాం. యువత సామర్థ్యాన్ని వినియోగించుకుంటాం టీడీపీ వచ్చే ఎన్నికల కోసం కాదు.. వచ్చే తరానికి, భావితరాల కోసం పనిచేస్తుంది

# జనగణనలో ఎన్యూమరేటర్లకు మీ వివరాలు ఇచ్చి సహకరించండి

● కాల్ సెంటర్ నెంబర్ 9000822909. ● కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.



**తిరుపతి,కలంకౌంటర్ :** జనన గణన 2026 లో భాగంగా మీఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు మీ వివరాలు ఇచ్చి సహకరించాలని, ఏవైనా సందేహాలు ఉన్నచో కాల్ సెంటర్ నెంబర్ 9000822909 ను సంప్రదించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనన గణన 2026 కార్యక్రమం ఈ నెల 30 వ తేదీకి ముగుస్తుందని తెలిపారు. జనన గణనలో భాగంగా మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు మీ వివరాలను ఇచ్చి సహకరించాలని తెలిపారు. చాలా మంది వివరాలు ఇచ్చేందుకు నిరాకరిస్తునట్లు తెలిసిందని, మీరందరూ ఎటువంటి భయం లేకుండా మా ఎన్యూమరేటర్లకు వివరాలు ఇవ్వవచ్చని తెలిపారు. తిరుపతి నుండి బయట ఊర్లకు వెళ్లిన వారు ఈ నెల 28 వ తేదీ లోపు వచ్చి ఎన్యూమరేటర్లకు వివరాలు ఇవ్వాలని కోరారు. ఈ నెల 30 వ తేదీ లోపు జనన గణన పూర్తి అవుతుంది. మీ ఇంటికి జనగణన సిబ్బంది రాకపోయినచో లేదా జనగణన ప్రక్రియలో మీ ఇంటి వివరాలు నమోదు చేయబడనట్లయితే, కాల్ సెంటర్ ఫోన్ నంబర్ 9000822909 ను కార్యాలయ పని వేళల్లో సంప్రదించి ఫిర్యాదు చేయవలసిందిగా ఆ ప్రకటనలో తెలిపారు. కాబట్టి ప్రజలందరూ మీ వివరాలను ఎన్యూమరేటర్లకు ఇచ్చి సహకరించాలని ప్రజలను కోరారు.

# అప్రకటిత విద్యుత్ కోతలతో నరకయాతన!

● సమయపాలన పాటించని అధికారులు.. ● లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండలంలో విద్యుత్ సరఫర గత కొన్ని రోజులుగా ఎప్పుడు కరెంట్ ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందస్తు సమాచారం లేకుండా విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడి పోతున్నారు. కనీస సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పసిపిల్లలు, వృద్ధులు, రోగులు నరకయాతన పడుతున్నారు. జిల్లాలో మునుపెన్నడూ లేని అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న తరుణంలో, ఈ నిప్పుల కొలిమి లాంటి ఎండల్లో కరెంట్ లేకపోవడంతో ఇళ్లలో ఉండలేక సామాన్య జనం విలవిలలాడిపోతున్నారు. ముఖ్యంగా పసిపిల్లలు, వృద్ధులు, రోగులు ఉక్కపోతకు తాళలేక నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రి సమయాల్లో సైతం గంటల తరబడి విద్యుత్ నిలిపివేయడంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతూ రోడ్ల మీద కాలక్షేపం చేస్తున్నారు. దోమల కాటుకు తోడు, ఉక్కపోత తోడై జనం రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోపిదేవి మండల పరిధిలోని రావివారిపాలెం గ్రామంలో లో వోల్టే సమస్య ఎప్పటినుంచో ఉంది అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన పట్టించుకునే నాధుడు లేడు. ట్రాన్స్ఫార్మర్ కోసం దిమ్మను నిర్మించారు నెల రోజులు గడుస్తున్నా కొత్త ట్రాన్స్ఫార్మర్ ఇంతవరకు బిగించలేదు నిరంతర విద్యుత్ కోతలు, లో-వోల్టేజీ సమస్యల కారణంగా గృహోపకరణాలు, ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు పనిచేయక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలకు స్వస్తి పలికి, నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉయ్యూరులో మహానాడు సందడి




**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ఎటుచూసినా పార్టీ జెండాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రిలోకేశ్ ప్లెక్సీలు, బ్యాన ర్లు, కటౌట్లతో ఉయ్యూరులో బుధవారం టీడీపీ వర్చువల్ మహానాడు సందడి కన్పిం చింది. పట్టణ పరిధిలో కాపు కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటుచేసిన వర్చు వల్ మహానాడుకు పెద్దయెత్తున నాయకుడు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. . క్లష్టర్ నా యకులు కూనపరెడ్డి వాసు, జంపాన గుర్నాధరావు, చిరంజీవి, ఖుద్దూస్ త దితర నాయకులు పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, క్ల ష్టర్ నాయకుల ఆధ్వర్యంలో కాటూరు కళ్యాణ మండపంలో వర్చువల్ మహానాడు నిర్వహించారు. పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కొండాప్రవీణ్, శరత్, పోతిరెడ్డి, అంజిబాబు తదితర నాయకులు హాజరయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగాన్ని కార్యకర్తలు ఆశక్తిగా విన్నారు.

# బక్రీద్ పర్వదినాన్ని సోదరభావంతో జరుపుకోవాలి - జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు



**ఒంగోలు,కలంకౌంటర్ :** మానవ జీవితంలో ఎదురయ్యే ఎన్నో కష్టాలు, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, దేవునిపై విశ్వాసాన్ని కలిగి సన్మార్గంలో నడవాలని బోధించే పవిత్రమైన పండుగ బక్రీద్ అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. తమకు ఉన్న దాంట్లో కొంత భాగాన్ని ఇతరులకు పంచిపెట్టే దాతృత్వ భావనను పెంపొందిస్తూ, త్యాగం, ప్రేమ, సత్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. బక్రీద్ పండుగ వేడుకలు, కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా అన్ని మత పెద్దలు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశాలు నిర్వహించి, ప్రార్థనలు మరియు ఇతర కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖశాంతులతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి, సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రకాశం, మార్కాపురం జిల్లాలలోని ముస్లిం సోదర సోదరీమ-ణులందరికీ ఎస్పీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు - వై ఎస్ జగన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటనలు ఇస్తున్న ముఖ్యమంత్రి దేశంలో ఎవ్వరూ ఉండరు. అందుకే గొడ్డళ్లు, కత్తులు, కటార్లు అంటూ ఒక తప్పుడు ప్రచారాన్ని, డైవర్షన్ పాలిటిక్స్‌ని మొదలుపెట్టాడు ఈ రాష్ట్రంలో ఏ ప్రాంతమైనా బాగుపడిందన్నా, ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందిందీ అన్నా, ప్రతి పేదవాడి నోట్లోకి నాలుగువేళ్లూ వెళ్లాయన్నా అది వైయస్సార్ పాలన, జగనన్న పాలనలోనే: రైతులు, మహిళలు, యువత సంతోషంగా ఉన్నారన్నా అది కేవలం వైయస్సార్ పాలనలో, ఆతర్వాత మీ జగనన్న పాలనలోనే అని గర్వంగా చెప్పగలం చంద్రబాబు చేసిన మోసాలు, అబద్ధాలు, అరాచకాలను ప్రజలకు వివరించేలా, వారిని జాగృతపరిచేలా పార్టీ తరఫున ఈ బుక్‌లెట్‌ను రూపొందించడం జరిగింది. హామీలపరంగా చంద్రబాబు చేసిన మోసాలు, విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లోనూ, మహిళా సాధికారితలోనూ, సుపరిపాలనలోనూ, లా అండ్ ఆర్డర్ విషయంలోనూ చంద్రబాబు చేసిన ఘోరాలు, అన్యాయాలన్నీకూడా ఈ బుక్‌లెట్లో ఉన్నాయి.

**పార్టీ వెబ్‌సైట్‌లో కూఆ ఈ బుక్‌లెట్ పెడుతున్నాం:** రెండేళ్ల రాక్షసపాలనపై ప్రతి కార్యకర్తకూ తెలియాలి జూన్ 4 నుంచి 12 వం-కూ "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో కార్యక్రమాలు చేస్తున్నాం.జూన్ 4న మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతాం. చంద్రబాబు మోసాల మేనిఫెస్టోను, ప్రజలను నమ్మించేందుకు ఇచ్చిన బాండ్లను ప్రదర్శిస్తూ, దాన్ని దగ్ధం చేస్తూ ఈ కార్యక్రమం జరుగుతుంది. ఏదో ఒక మండల కేంద్రంలో ఇన్‌ఛార్జి పాల్గొనాలి : జూన్ 8 లేదా 9, ఈ రెండు రోజుల్లో ఒకరోజు నియోజకవర్గ కేంద్రాల్లో "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం కింద టౌన్‌హాల్ సదస్సులు నిర్వహిస్తున్నాం: ఇందులో రైతులు, మహిళలు, యువత తదితర వర్గాల వారంతా పాల్గొంటారు. చివరగా జూన్ 12వ తేదీన ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో, రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనకు నిరసన తెలుపుతూ పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తాం. ఈ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయన్నదానిపై నేను కూడా పర్యవేక్షణ చేస్తున్నాను. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేయడం చూశాం: ఇన్ని ఉన్నా, స్థానిక సంస్థల ఎన్నికలను మనం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే మన కార్యకర్తకు కచ్చితంగా తోడుగా ఉండాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు తోడుగా ఉంటే, వాళ్లే మీకు జనరల్ ఎన్నికల్లో బల0గా నిలబడతారు: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి: ఎక్కడైనా ఏకగ్రీవం జరిగితే.. దాన్ని సీరియస్‌గా తీసుకుంటాను: అలా జరిగితే దాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తాను: నిరంతరం ఎవరు ఉన్నారు? పార్టీ కార్యక్రమాల్లో ఎవరు చురుగ్గా పాల్గొంటున్నారో, ఇప్పటికే మీకందరికీ అవగాహనకు వచ్చి ఉంటుంది: అలాంటి వారిని గుర్తించి, పోటీకి సన్నద్ధం చేయండి. స్థానిక ఎన్నికల సమయం వచ్చే సరికి, చంద్రబాబు పరిపాలనా వైఫల్యాలను మన పార్టీ గ్రామ, వార్డు స్థాయి యంత్రాంగం ద్వారా, ప్రతి ఇంటికీ ఈ బుక్‌లెట్ మెటీరియల్ ద్వారా ప్రజలను జాగృతపరచాలి.

**రెండేళ్లలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేశాం:** కమిటీ సభ్యులు అందరికీ కూడా వెన్నుపోటు రెండేళ్లు కాపీలు అందేలా చూడండి: ఈ బుక్‌లెట్ ప్రతి ఇంటికీ చేరేలా చూడాలి. చంద్రబాబు వైఫల్యాలపై చర్చ జరిగేలా చూడాలి: ఇటీవల మనం సర్ పై దేశ వ్యాప్తంగా అనేక భయాలు, ఆందోళనలను అనేక రాజకీయ పార్టీలు వ్యక్తంచేయడం చూశాం. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలను ప్రభావితం చేసిందన్న వాదనలనూ విన్నాం. తమిళనాడులో స్టాలిన్ పోటీచేసిన నియోజకవం-గంలో దాదాపుగా 71,133 ఓట్లను తొలగించారు. ఆయన ఓడింది 8వేల ఓట్లతేడాతోనే. అంతేకాకుండా బెంగాల్‌లో తీసేసిన ఓట్లు 91లక్షలు అయితే, ఆ రాష్ట్రంలో మమత పార్టీ ఓడింది 31లక్షల తేడాతోనే. అదే తమిళనాడులో తీసేసింది 74లక్షల అయితే, స్టాలిన్ పార్టీ ఓడింది 17 లక్షల తేడాతోనే. అందుకే సర్ పై జాగ్రత్తగా ఉండాలి. ఊరికి యాభై మన ఓట్లను తీసేస్తే చాలు, నియోజకవర్గానికి 5వేలు పోయినట్టే..

# టీడీపీలో కార్యకర్తలే రథ సారథులు

● మహానాడులో మంత్రి సవిత ● వారి అభీష్టం మేరకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు టిక్కెట్లు ● కార్యకర్తల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ● రూ.5 లక్షలతో బీమా రక్షణ ● టీడీపీ పొలిటికల్ యూనివర్శిటీ ●సామాన్య కార్యకర్తలకు రాజకీయ ఉద్ధండులుగా తర్ఫీదు : మంత్రి సవిత ● మంత్రి సవిత ప్రసంగంపై సీఎం చంద్రబాబు అభినందనలు ● పార్టీకి మంత్రి సవిత రూ.50 లక్షల విరాళం



**మంగళగిరి/అమరావతి,కలంకౌంటర్ :** టీడీపీలో కార్యకర్తలే రథ సారథులని, వారి అభీష్టం మేరకే ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థులను ఖరారు చేస్తారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. కార్యకర్తను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రజా సమస్యల పరిష్కారంలో సుశిక్షితుడైన, క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా టీడీపీ అధిష్టానం తీర్చిదిద్దితే... గొడ్డలి పార్టీ తమ పార్టీ కార్యకర్తలను సంఘ విద్రోహశక్తులుగా తయారు చేస్తోందంటూ వైసీపీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ హైబ్రీడ్ మహానాడు సందర్భంగా కార్యకర్తే అధినేత అంశంపై తీర్మానం సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలుగుజాతి అభ్యున్నతికి, యువత, కార్మిక, కర్షకుల కోసం అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. పార్టీని నెలకొల్పిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. ఆనాటి అగ్రవర్ణాల దురహంకారాన్ని నిలదీస్తూ, అణగారిన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఎన్.టి.ఆర్. అంటే మూడు అక్షరాలు మాత్రమే కాదని, బడుగు, బలహీన వర్గాలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చిన మంత్రాక్షరాలని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం 1947లో వస్తే, రెండు తెలుగు రాష్ట్రాలకు అన్న ఎన్టీఆర్ రాకతో సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఎన్టీఆర్ సీఎం చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ భుజానకెత్తుకుని పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు.

**క్యాడరే నిర్ణయమే ఫైనల్..** కార్యకర్తే అధినేత అని నిరూపించిన పార్టీ తెలుగుదేశమని మంత్రి సవిత స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీని నడిపేది కార్యకర్తలేనని, ఐవీఆర్ సర్వేలో వారు మెచ్చిన నాయకులకే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా అవకాశం లభిస్తుందని తెలిపారు. సామాన్య కార్యకర్తలను ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా, పొలిట్‌బ్యూరో సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా, చైర్మన్‌లుగా ఎదిగే అవకాశం టీడీపీ మాత్రమే కల్పిస్తోందన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అగ్రతాంబూలం వేస్తున్నారన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన కార్యకర్తలకు మాత్రమే రాబోయే ఏ ఎన్నికల్లోనైనా ప్రాధాన్యం ఇస్తామని ఇప్పటి మంత్రికే నారా లోకేశ్ తేల్చి చెప్పారని మంత్రి సవిత తెలిపారు.

**టీడీపీ పొలిటికల్ యూనివర్శిటీ..** తెలుగుదేశం పార్టీ ఓ పొలికల్ యూనివర్శిటీ అని, పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకూ ఎంతోమందిని రాష్ట్ర మంత్రులుగా, కేంద్ర మంత్రులు, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, జిల్లా పరిషత్ చైర్మన్‌లుగా తీర్చిదిద్దందన్నారు. విజయనగరం జిల్లా గజపతినగరానికి చెందిన ఒక సామాన్య కార్యకర్త అయిన శ్రీదేవికి పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించిందన్నారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు లాంటి కార్యకర్తలెందరికో రాజకీయ ప్రాధాన్యమిచ్చారన్నారు. కార్యకర్తలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ట్రిపుల్ ఈ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేసే కార్యకర్తకు ప్రమాదం జరిగితే, ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేలా రూ.5 లక్షల ప్రమాద బీమాను పార్టీపరంగా అందిస్తోందన్నారు. మహిళా సాధికారతకు మొట్టమొదటిసారి ప్రాధాన్యమిచ్చిన పార్టీ టీడీపీయేనన్నారు. మహిళలకు ఆస్తుల్లో వాటా కల్పించడంతో పాటు మహిళా యూనివర్శిటీని అన్న ఎన్టీఆర్ స్థాపించారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు మహిళా పక్షపాతి అని అన్నారు. దీపం పథకాలు, స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి పథకాలను శ్రీకారం చుట్టి మహిళాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేశ్ సైతం మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

**మంత్రి సవితకు చంద్రబాబు అభినందనలు..** కార్యకర్తే అధినేత తీర్మానం సందర్భంగా మంత్రి సవిత ప్రసంగం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి హాజరైన కార్యకర్తల్లో జోష్ నింపింది. టీడీపీలో కార్యకర్తల అభ్యున్నతి, వారికిచ్చే ప్రాధాన్యంతో పాటు వైసీపీలో కార్యకర్తలను ఎలా వాడుకుంటున్నది మంత్రి సవిత వివరించిన తీరుపై సభలో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. ప్రసంగం పూర్తికాగానే మంత్రి సవితను పిల్చి సీఎం చంద్రబాబునాయుడు తన పక్కనే కూర్చొండబెట్టుకుని అభినందించారు.

**పార్టీకి మంత్రి సవిత రూ.50 లక్షల విరాళం..** పార్టీ అభివృద్ధికి మహానాడు వేదికగా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు విరాళాలు ప్రకటించారు. మంత్రి సవిత రూ.50 లక్షల విరాళం అందజేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు

● ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో సందడిగా వేడుకలు ● 12 క్లస్టర్లలో ప్రత్యేక వేదికల ఏర్పాటు ● స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘన నివాళి




**కందుకూరు, కలంకౌంటర్ :** మహానాడు తొలిరోజు కందుకూరు నియోజకవర్గంలో అట్టహాసంగా సాగింది. ఈ ఏడాది మహానాడును వర్చువల్ గా నిర్వహిస్తుండడంతో... నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో ప్రత్యేక వేదికలు ఏర్పాటుచేసి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ప్రతిచోటా అన్ని వర్గాల ప్రజలు... ముఖ్యంగా మహిళలు, యువకులు, అన్నగారి అభిమానులు వేలాదిగా తరలివచ్చి వేడుకల్లో పాలుపంచుకున్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా, ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. కందుకూరు పట్టణంలో వెంగమా ంబ, ఎస్ వి ఎస్ లక్ష్మీతిరుమల, అలావారి కళ్యాణ మండపాల్లో మహానాడు నిర్వహించారు. అలాగే లింగసముద్రంలో వేముల అంజ య్య కళ్యాణమండపం, ఉలవపాడులో భోగినేని చెంచురామానాయుడు కళ్యాణమండపం, గుడ్లూరులో గుండా ఆదిశేషయ్య వరలక్ష్మమ్మ గార్ల కళ్యాణమండపం, గొల్ల కంటయ్య లక్ష్మమ్మ గార్ల కళ్యాణ మండపాల్లో జరిగిన వేడుకలకు పసుపు తమ్ముళ్లు పోటెత్తారు. కందుకూరులోని లక్ష్మీ తిరుమల కళ్యాణ మండపంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. తరువాత నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్లలో జరిగిన వేడుకలకు ఆయన హాజరై, అక్కడ కార్యక్రమాలను పరిశీలించడంతోపాటు, ఆయన స్వయంగా కార్యకర్తలకు అన్నం వడ్డించారు. టీడీపీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , యువ నాయకులు నారా లోకేష్ గారు, ఇతర నేతల ప్రసంగాలు, రాజకీయ తీర్మానాలు, ఇతర కార్యక్రమాలను... ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ల ద్వారా నాయకులు కార్యకర్తలు వీక్షించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ కార్యక్రమాలు జరిగాయి. ముందుగా ప్రతిచోట పార్టీ జెండాలను ఆవిష్కరించిన తర్వాత ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ సభ్యత్వ కార్డుల ద్వారా, ఎమ్మెల్యే గారు సహా ప్రతి ఒక్కరూ మహానాడులో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఎమ్మెల్యే నాగేశ్వరరావు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.... తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలకు కూడు, గూడు, గుడ్డ తప్పనిసరిగా అందించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి, ఎవరు ఊహించని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. మొదట సినిమాలు, ఆపై రాజకీయరంగంలో తిరుగులేని నేతగా ఎదిగారని అన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఆయన తెచ్చిన సంస్కరణలు, ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతోమంది విద్యావంతులు, మహిళలకు టిక్కెట్లు ఇచ్చి, వారిని చట్టసభలకు పంపిన ఘనత అన్నగారిదని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వారసుడిగా చంద్రబాబునాయుడు అమలు చేసిన పథకాలు, అను-సరించిన విధానాలు... ఆంధ్ర రాష్ట్ర దశాదిశను సమూలంగా మార్చాయన్నారు. హైదరాబాద్ ను గుర్తుకుతెచ్చుకుంటే, చంద్రబాబు విజనరీ ఏంటో తెలుస్తుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత, చంద్రబాబు ముందుచూపుతో లెక్కపెట్టలేనని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. అమరావతి, పోలవరం, పట్టిసీమ, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఐటీ హబ్, సీఎం రిలీఫ్ ఫండ్, అన్న క్యాంటీన్లు....ఇలా చెప్పుకుంటూ పోతే, చంద్రబాబు రికార్డులు చాలా ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. యువగళం పాదయాత్రతో లోకేష్ తన పవర్ చూపించారని, రాష్ట్రానికి భవిష్యత్తు నాయకుడు ఆయనేనని, మనమందరం లోకేష్ నాయకత్వంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు మట్టం శ్రావణి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వచ్ఛ మచిలీపట్నం గా రూపొందించుకుందాం

## –లోగిశెట్టి వెంకటస్వామి పిలుపు

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నాన్ని స్వచ్ఛ మచిలీపట్నం గా రూపొందించుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని టిడిపి నగరాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ లోగిశెట్టి వెంకటస్వామి పిలుపునిచ్చారు. బుధవారం రామానాయుడుపేట షేక్ ఇమామ్ రెండో వీధిలో ఆపరేషన్ క్లీన్ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ తోపాటు పి సుబ్రమణ్యం, పలువురు డివిజన్ వాసులు పాల్గొన్నారు స్వచ్ఛ ఆయుధాలతో వీధులను శుభ్రం చేశారు పర్యావరణం శుభ్రంగా ఉంటే రోగాలు దరికి రావని వెంకటస్వామి అన్నారు . మంత్రి కొల్లు రవీంద్ర పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ ఆపరేషన్ క్లీన్ లో పాల్గొనాలని కోరారు.చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ మాట్లాడుతూ యువత తమ ప్రాంతాల్లో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ముందుకు రావాలన్నారు. మొక్కలు నాటాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం శీర్షిక

# సెల్ ఫోన్ అధిక వాడకం వల్ల కలిగే నష్టాలు



అవసరానికి మించి వాడటం వల్ల కలిగే నష్టాలు ఇప్పుడు ప్రతి ఇంట్లో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పిల్లలు, యువత, ఉద్యోగులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. ఇది శరీరానికే కాదు... మనసుకు, కుటుంబ సంబంధాలకు కూడా ప్రభావం చూపుతోంది.

ఫోన్ అధిక వాడకం వల్ల కలిగే నష్టాలు

**నిద్ర తగ్గిపోవడం:** రాత్రి ఎక్కువసేపు ఫోన్ చూస్తూ ఉండటం వల్ల మెదడు విశ్రాంతి తీసుకోలేకపోతుంది. దీంతో నిద్ర సరిగా పడదు, ఉదయం అలసటగా ఉంటుంది.

**ధ్యానం తగ్గిపోవడం:** చిన్న చిన్న వీడియోలు, సందేశాలు, శబ్దాలు చూస్తూ ఉండటం వల్ల ఒక పనిపై ఎక్కువసేపు మనసు నిలవదు.

**ఆందోళన మరియు ఒంటరితనం:** ఇతరుల జీవితాలతో మన జీవితాన్ని పోల్చుకోవడం వల్ల మనసులో బాధ, అసంతృప్తి పెరుగుతాయి.

**కళ్ల సమస్యలు:** ఎక్కువసేపు తెరను చూడటం వల్ల కళ్ల మంట, నీరు కారడం, చూపు మసకబారడం జరుగుతుంది.

**మెడ మరియు వెన్నునొప్పి:** ఫోన్ వైపు వంగి ఎక్కువసేపు ఉండటం వల్ల మెడ నొప్పి, వెన్నునొప్పి వస్తాయి.

**కుటుంబ సంబంధాలు దూరమవడం:** ఇంట్లో ఉన్నా... మనసు ఫోన్‌లోనే ఉండటం వల్ల మాట్లాడుకోవడం, కలిసి సమయం గడపడం తగ్గిపోతుంది.

**ఫోన్‌పై అలవాటు పెరగడం:** కొన్ని నిమిషాలకోసారి ఫోన్ చూడాలనిపించడం, ఫోన్ లేకపోతే అసహనం రావడం అలవాటుగా మారుతుంది.

**రోజు వారీ జీవితంలో పాటించాల్సిన సూచనలు..**

ఉదయం లేవగానే వెంటనే ఫోన్ చూడకండి.
ముందుగా నీళ్లు తాగి, కొద్దిసేపు ప్రశాంతంగా ఉండండి.
భోజనం చేస్తున్నప్పుడు ఫోన్ పక్కన పెట్టండి.
ఆహారంపై, కుటుంబ సభ్యులపై దృష్టి పెట్టండి.
ప్రతి అరగంటకు ఒకసారి కళ్లకు విశ్రాంతి ఇవ్వండి.
కొద్దిసేపు దూరంగా చూడండి.
నిద్రకు ఒక గంట ముందు ఫోన్ వాడకం ఆపండి.
బదులుగా పుస్తకం చదవండి లేదా ప్రశాంతంగా కూర్చోండి.
రోజులో కొంత సమయం "ఫోన్ లేని సమయం"గా పెట్టుకోండి.
ఆ సమయంలో కుటుంబంతో మాట్లాడండి, నడవండి లేదా ధ్యానం చేయండి.
పిల్లలకు ఫోన్ ఇచ్చి నిశ్శబ్దంగా ఉంచడం కాకుండా... వాళ్లతో మాట్లాడండి, ఆటలు ఆడండి.



చిన్న సందేశం
"ఫోన్ మన చేతిలో ఉండాలి...
మన జీవితం ఫోన్ చేతిలో కాదు."

**–సునీత జువ్వా, సైకాలజిస్ట్,హైదరాబాద్**



## కృష్ణాజిల్లా ఉయ్యూరు లో డిజిటల్ మహానాడు లో పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య సంఘు నాయకులు వెంట్రప్రగడ వీరాంజనేయులు.

**–ఉయ్యూరు,కలంకౌంటర్ :**



# మనసున్న మా "రాజు గారి' సేవలు చిరస్మరణీయం





**మచిలీపట్నం/ముదినేపల్లి,కలంకౌంటర్ :** వణుదుర్రు గ్రామ మాజీ సర్పంచి, బందరు పుర ప్రముఖులు, సీనియర్ న్యాయవాది వాడవల్లి సన్యాసిరాజు సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియా డుతూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల స్వర్గస్తులైన ఆయన సంస్మరణ కార్యక్రమం, సంతాప కార్యక్రమం, వైకుంఠ సమారాధనలను మచిలీపట్నం మరియు ఆయన స్వగ్రామమైన వణు దుర్రులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు మరియు వణుదుర్రు గ్రామ పెద్దలు, సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయ రంగానికి ఆయన అందించిన విశేష సేవలను కొనియాడారు. అయన జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శికంగా నిలిచార న్నారు. శతాబ్ది చరిత్ర కలిగిన



వణుదుర్రు రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆనువంశిక ధర్మకర్తగా సన్యాసిరాజు విశేష ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సన్యాసిరాజు సతీమణి ప్రముఖ రచయిత్రి విజయలక్ష్మి, కుమారుడు లక్ష్మణరావు, కుమార్తెలు రమాదేవి , ఉమాదేవి, సుభద్ర లను పరామర్శంచి తమ సానుభూతి వ్యక్తం చేశారు. బాల్య మిత్రుడైన లక్ష్మణ రావును రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పరామర్శించి, ధైర్యం చెప్పారు. సీనియర్ న్యాయవాదులు హరిబాబు , శీతల ప్రసాదు, ఎపిపి, సీనియర్ న్యాయవాది తిరుమాని సత్యనారాయణ, రంగనాయక స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వాడపల్లి బాలాజీ, నేషనల్ మోటివేటర్ డీ.వెంకటేశ్వరావు(డీవీర్), భావ తరంగిణి పత్రిక సంపాదకులు భవిష్య, సాహితీ విశ్లేషకులు సవరం వెంకటేశ్వరరావు, త్యాగరాజు విద్యాపీఠం ప్రతినిధి జొన్నలగడ్డ కాంత్, పుర ప్రముఖలు కమ్మిల భాస్కర రావు, పలువురు న్యాయవాదులు, వణుదుర్రు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఆడిటర్ నవచైతన్య అకాల మరణం తీరని లోటు


### –జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జూనియర్ ఆడిటర్ నవ చైతన్య సంతాప సభ లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రముఖులు ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ కృష్ణాజిల్లా ఆడిట్ కార్యాలయంలో జూనియర్ ఆడిటర్ గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల గుండె సంబంధిత సమస్యతో అకాల మరణం చెందిన తూము నవచైతన్య మృతి ఆయన కుటుంబానికి,ఆడిట్ శాఖకు తీరని లోటని బండి రామకృష్ణ అన్నారు బుధవారం సర్కార్ తోటలోని నవచైతన్య స్వగృహంలో జరిగిన సంతాప సభ . సందర్భంగా చైతన్య చిత్రపటానికి పూలమాలలు వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు.

**మంచి క్రికెట్ క్రీడాకారుడు..** నవచైతన్య ఉద్యోగితో పాటు మంచి క్రికెట్ క్రీడాకారునిగా కూడా ఖ్యాతి గడించారు. అంతటి ప్రతిభ గల యువకుడు అతి చిన్న వయసులోనే మరణించడం అత్యంత బాధాకరం అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు జనసేన పార్టీ 5. డివిజన్ ఇంచార్జ్ త్రిపురారి తరుణ్ కుమార్, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, పాస్టర్ జోసెఫ్ చైతన్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ పల్టీలు - తృటిలో తప్పిన ప్రమాదం



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** కాటూరు– ఉయ్యూరు రోడ్డులో కడవకొల్లు సమీపాన రైవస్ కాల్వ వంతెన వద్ద బుధవారం టిప్పర్ పల్టీలు కొట్టగా తృటిలో ప్రమాదం తప్పింది. వివరాల ప్రకారా కాటూరు వైపునుండి ఉయ్యూరు గ్రావెల్ లోడుతో వస్తున్న టిప్పర్ రైవస్ కాల్వ వంతెన దిగి అప్రోచోడ్డు పక్కన రెయిలింగ్ను దూసుకుంటూ వెళ్లి పక్కన ఉన్న పల్లంలోపడి రెండుపల్టీలు కొట్టి నిలబడింది. అప్రోచ్ రోడ్డుపక్కన ఇనుప రెయింలింగ్ ఇరిగి పెద్ద ఆఘాదంలా ఉన్న చోట పల్టీ కొట్టింది. రోడ్డుపక్కన చెట్లు ఉండటంతో సమీపాన ఉన్న ఇళ్లపైన పడకుండా నిలిచి పోయింది. ప్రమాదంలో డ్రైవర్ స్వల్పగాయాలతో బయడ పడటం విశేషం.

## త్యాగం, మానవత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ

### – ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్



**అమరావతి,కలంకౌంటర్ :** బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగం, విశ్వాసం, అల్లాహ్ ఆజ్ఞల పట్ల సంపూర్ణ విధేయతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) చూపిన సమర్పణ, త్యాగ భావం మానవాళికి ఆదర్శమని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ శ్రేయస్సు, పరస్పర ప్రేమ, సోదరభావం, మానవతా విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ పండుగ సందేశం అందిస్తోందని తెలిపారు. బక్రీద్ పర్వదినం రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో సామరస్యం, ఐక్యత మరింత బలోపేతం కావాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు.

## కొండపి మహానాడులో పాల్గొన్న మంత్రి,స్వామి ఎంపీ మాగుంట



**కొండేపి, కలంకౌంటర్ :** మహానాడు–2026 సందర్భంగా కొండపి మండలంలో సీతారామ కల్యాణ మండపం లో తెలుగుదేశం పార్టీ పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశాలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాలశ్రీవీరాంజనేయ స్వామి,ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.

## మహానాడులో పాల్గొన్న డూండీ రాకేష్

### -- టిడిపి పార్టీకి 2 లక్షల విరాళం ప్రకటించిన రాకేష్



**మంగళగిరి,కలంకౌంటర్ :**మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లో బుధవారం తెలుగుదేశం 2026 మహానాడు అంగరంగ వైభవంగా మొదలైంది. హైబ్రిడ్ మహానాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ , మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఇతర నాయకులతో కలిసి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి డూండీ రాకేష్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీకి రెండు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ 'స్త్రీశక్తి' థీమ్‌తో సాగుతున్న ఈ మహానాడు వేడుకల్లో క్యాడర్‌లో కనిపిస్తున్న జోష్, పార్టీ పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. తాను అధికార ప్రతినిధిగా తొలిసారిగా మహానాడులో పాల్గొనడం ఎంతో సంతోషం గా ఉందని అన్నారు.

## పంచ్ ప్రభాకర్ ను అరెస్ట్ చేయాలి



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య జాతిపై అనుచిత వ్యా ఖ్యలు చేసిన పంచ్ ప్రభాకర్ పై ఒక ప్రకటనలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రా జోన్ కో ఆర్డినేటర్ వెంట్రప్రగడ వీరాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులు దేశభక్తికి ప్రతీకలని పేర్కొ న్నారు. వాసవీమాత అగ్నిప్రవేశ సమయంలో 102 గోత్రాల వైశ్యులు ప్రాణత్యాగం చేశారని,.పొట్టి శ్రీరా ములు త్యాగాన్ని గుర్తు చేస్తూ, సమాజ సేవలో వైశ్యుల పాత్ర అపారమని పేర్కొన్నారు. వ్యాపారాల ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ, ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ, దేవాలయాలు, పాఠశాలలు, సత్రాలు ద్వారా సేవలందిస్తున్న తమ జాతిని అవమానించడం దుర్మార్గంఅన్నారు..పంచ ప్రభాకర్ ను అరెస్ట్ చేయాలని కోరారు. సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే లా మాట్లాడిన ఆయనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని, సంబంధిత రాజకీయ పార్టీ ఆయనను బహిష్కరించాలని కోరారు. వైశ్య సమాజం శాంతిని కోరుకుంటుందని, అయితే ఆత్మగౌర వాన్నిదెబ్బతీసే ప్రయత్నాలను సహించబోదని హెచ్చరించారు.

## పంచ్ ప్రభాకర్ పై ఫిర్యాదు



**వత్సవాయి (ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ :** ఆర్యవైశ్య జాతిని కించపరుస్తూ పంచ్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొగ్గవరపు రాజారావు అన్నారు.రాష్ట్ర మహాసభ పిలుపు మేరకు వత్సవాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే పంచ్ ప్రభాకర్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యులు చరిత్ర తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com